# పాపం అనూప్

— కందుకూరి వెంకటమహాలక్ష్మి

వైశాలి ఆ యింటికి పెద్దపిల్ల. తరువాత మరో అమ్మాయి, అబ్బాయి వున్నారు దేవరాజు దంపతులకి. మొదటిపిల్ల పెళ్లి కావడం, అందులో యింతవరకు శుభకార్యాలు చేసిన అనుభవం లేని కారణంగా ఆ దంపతులకి కాస్త గాబరా, కంగారుగానే వుంది.

వైశాలి పెళ్లి కుదిరింది. ఇంట్లో అందరి ముఖాల్లో ఆనందమే. ఆ ఇంట్లో ఏ యిద్దరు కలిసి మాట్లాడినా వైశాలి పెళ్లి మాటలే. పెళ్లి ఎలా చెయ్యాలి? ఎంత ఖర్చవుతుంది. పెళ్లి వారి కెలాంటి మర్యాదలు చెయ్యాలి? పిల్లకేం నగలు కొనాలి– లాంటి ఎన్నో విషయాల మీద చర్చించుకోవడమే ఆ యింట్లో ముఖ్యమైన విషయమైపోయింది.



వైశాలికి డిగ్రీ పూర్తయిన దగ్గరనుంచి యింట్లో భారం పోరుతో దేవరాజు కూతురికి సంబంధాలు చూడటం ప్రారంభించాడు. పెళ్లి కొడుకుల వేటలో ఎన్ని రకాల యిబ్బందులుంటాయో, ఎన్ని రకాల వాళ్లుంటారో, వాళ్ల కెన్ని గొంతెమ్మ కోరికలుంటాయో అనుభవ పూర్వకంగా తెలుసుకున్న దేవరాజు పిల్లని చూసి వెళ్లిన ప్రతీ పెళ్లి కొడుకింటికి వెళ్లి నీరసంగా తిరిగి వస్తుండేవాడు.

"కొందరు పి.జి. కావాలంటే, కొందరు ఉద్యోగస్తురాలు కావాలంటే, కొందరు ఫలానా సబ్జక్టు అయితే మంచి ఉద్యోగం వస్తుందంటే, కొందరు ఈ రోజుల్లో కంప్యూటర్ కోర్సులకి మంచి భవిష్యత్తుండీ! అంటే, మరికొందరు చదువు తక్కువగనక కట్నం ఎన్ని లక్షల దాకా యిస్తారు? అంటే కొందరు ఎంత బంగారం పెడతారు అంటే, మరి కొందరు మీకెంత ఆస్తి వుంది? పిల్లలందరికీ సమానంగా పంచుతావా?" లాంటి యక్ష ప్రశ్నలకి ఏం జవాబు చెప్పాలో తెలీక దేవరాజు బుర్ర గిర్రున తిరిగిపోయేది.

ఈ అనుభవాలతో విసిగిపోయిన దేవరాజు వెంటనే వైశాలిని పి.జి.లో చేర్పించాడు. వైశాలి పి.జి. అయిపోయింది గానీ పెళ్లి కుదరలేదు. ఏదన్నా ఉద్యోగంలో చేరితే ఉద్యోగం చూసయినా పెళ్లి చేసుకుంటాడన్న ఆలోచన వచ్చి బోల్డు లంచం పోసి వైశాలికి ఉద్యోగం కూడా వేయించాడు.

వైశాలి ఉద్యోగంలో చేరి ఏడాది కావస్తోంది. ఇప్పుడు ఆమెలో అన్నీ వున్నాయి. కానీ పెళ్లి కొడుకుల రేట్లు సరుకుల రేట్లు పెరిగి పోయినట్లే పెరిగి పోయాయి. పెళ్లి కొడుకుల తల్లి తండ్రులకి దేవరాజివ్వగలిగిన కట్నం చాలక తిరిగి వెళ్లి పోయేవారు. ఇలా పెళ్లివారి కోరికలు వైశాలి జీవితంలో యిరవైఆరు వసంతాలని దాటించేశాయి.

వైశాలి చక్కనిదే! చూసిన ప్రతీవారూ 'పిల్ల చక్కనిదే! అనేవారు. కానీ పెళ్లి చూపులకొచ్చిన వారికి మాత్రం కట్నాల బేరమప్పుడు ఆ అందంలో మధ్య తరగతి కుటుంబపు ఛాయలు ఎక్కువగా కనిపించి తమ త్రాసులో తూగదని వెళ్లిపోయేవారు.

అలా విసిగిపోయిన దేవరాజు దంపతులకి ఈ మధ్య చూసి వెళ్లిన పెళ్లి కొడుక్కి పిల్లతోపాటు మేమివ్వగలిగిన కట్నం కూడా నచ్చడంతో దేవరాజు వెంటనే ఒప్పుకున్నాడు.

ఆనాటి లగాయతు ఆ యింట్లో ఆనందమే ఆనందం! ఈ క్షణాన్నే వైశాలి పెళ్లి అయిపోయినంత హడావిడిగా వుందాయింట్లో.

ఆఫీసులో మేనేజర్‌కి బదిలీ అయి వెళ్లిపోతున్న సందర్భంగా స్టాఫ్ అంతా కలిసి యిచ్చిన పార్టీ అయ్యేసరికి కాస్త ఆలశ్యమే అయింది. వైశాలి హడావిడిగా బైటికొచ్చి వాచీ చూసుకొంటూ బస్ స్టాప్ వైపుకి గబ గబా నడవసాగింది. వెనకనే వస్తున్న శ్రీకర్ "వైశాలి గారూ! చాలా హడావిడిగా నడుస్తున్నారు!" అన్నాడు పలకరింపుగా నవ్వుతూ. అవునండీ. అమ్మా, నాన్నగారూ కంగారుపడుతూ వుంటారు. ఈరోజు పార్టీ అని చెప్పడం కూడా మర్చిపోయాను అంది నడుస్తూనే. మీ కభ్యంతరం లేకపోతే నేను కారులో డ్రాప్ చేస్తాను అన్న అతని వైపు ఒక్క క్షణం ఆగి చూసింది.

శ్రీకర్ తన ఆఫీసులోనే అసిస్టెంట్ మేనేజర్. స్టాఫ్‌తో చాలా మర్యాదగా ప్రవర్తిస్తూ వుంటాడు. ఆఫీసులో అందరికీ అతనంటే మంచి అభిప్రాయమే వుంది. అందుకు వైశాలి అతని ఆహ్వానాన్ని మన్నించి వెళ్లడంలో తప్పు లేదనుకుంది. పైగా వాళ్లిల్లు చేరాలంటే బస్సు దొరకడమే దుర్లభం- దొరికితే కనీసం గంటకి తక్కువ పట్టదు.

అన్నీ ఆలోచించుకొన్న వైశాలి అతని వెంట నడిచింది. కారు మంచి స్పీడుగా వెళ్తోంది. పావుగంట తరువాత ఓ బంగ్లా ముందు కారాపి, 'వైశాలి గారూ! ఒక్క నిమిషం నా లైసెన్స్ తెచ్చుకోవడం మర్చిపోయాను- తెచ్చుకొని వస్తాను. ఇఫ్ యు డోంట్ మైండ్ యు కెన్ ఆల్ సో కం' అనగానే ఓ నిమిషం తటపటాయించి మళ్లీ అతను నొచ్చుకుంటాడేమో అనుకుని, తన భావాలని బైటికి కనపర్చకుండా కారు దిగి లోపలికెళ్లింది.


అది బ్రహ్మచారి యిల్లులాగుంది. ఇంట్లో మనుష్యుల అలజడి లేదు. లోపలికెళ్లిన శ్రీకర్ గ్లాసుల శబ్దం చెయ్యడం విన్న వైశాలి "సార్! యిప్పుడేం వద్దండీ- అమ్మా, నాన్న కంగారు పడుతూ వుంటారు వెళ్దాం" అంది అతనున్న గది గుమ్మం దగ్గరకి వెళ్లి.

"జస్టు కూల్ డ్రింక్, మంచి నీళ్లకి బదులు"- అంటూ డ్రింకు గ్లాసులతో వచ్చి ఆమెకో గ్లాసు అందించి తనో గ్లాసు తీసుకున్నాడు. తొందరగా ఇంటికి చేరాలన్న ఆతృతతో కూల్‌డ్రింక్ గడగడా తాగేసి బల్లమీద పెట్టి వెనక్కి తిరిగిన వైశాలికి శ్రీకర్ తలుపుకి అడ్డంగా నిలబడి వుండటం చూడగానే గుండె దడదడ లాడింది. కంగారుని బైటకి కనపర్చకుండా 'శ్రీకర్ గారూ! ఇంక వెళ్దామా?' అంటూ అతన్ని తప్పించుకుని బైటికి రాబోతున్న వైశాలితో అతను 'అప్పుడేనా? ఒక్కసారి ఆగు. మనం కాస్సేపు సరదాగా గడుపుదాం. చాలా రోజులుగా నీమీద కోరికగా వుంది. ఒక్కసారి నా కోరిక తీర్చి వెళ్లు" అన్నాడు ఏకవచన ప్రయోగంతో పాటు, వైశాలి భుజాలమీద చేతులేస్తూ. వైశాలి అతని చేతుల్ని విసిరి కొడుతు 'మర్యాదగా తప్పుకుంటారా? లేక గట్టిగా కేకలెట్టి మీ పరువు తియ్యమంటారా?' అంది మొండి ధైర్యాన్ని తెచ్చుకొని.

ఓ-కే- పెట్టు కేకలు- ఎవరికి నష్టమో నీకే తెలుస్తుంది. నలుగురూ వస్తే ఏమంటారో తెల్సా? 'ఓ బ్రహ్మచారింటికి ఓ ఆడది ఎందుకొచ్చిందీ-?' అంటారు. నేనేం చెప్తానో తెల్సా? 'అడిగిన డబ్బిచ్చినా ఇంకా కావాలని యిలా గొడవ చేస్తోందని చెప్తాను. మరి పెళ్లి కావలసిన దానివి, అందునా పెళ్లి కుదిరింది కూడాను. ఎవరికి నష్టమో ఆలోచించి పెట్టు కేకలు' అన్నాడు వెటకారంగా నవ్వుతూ.

"నీచుడా! మేక తోలుకప్పుకున్న నక్కా! ఇదా నీ అసలు రూపం? ఆఫీసులో ఎంతో మర్యాదస్తుడి లాగా, ఎంతో బుద్ధిమంతుడిలాగ నటిస్తుంటే అంతా మీరెంతో మంచివారనుకుని మోసపోయారు దుర్మార్గుడా!" అంటూ వెనక్కి తిరిగి బల్ల మీదున్న పళ్లు కోసుకునే చాకుతీసి 'అడ్డు లేస్తావా? ఈ కత్తితో పొడవనా?" అంటూ కాళికాదేవిలా ముందుకి దూకుతున్న వైశాలిని చూసి

## నేనూ మామూలు మనిషినే.



వివాదాలకు దూరంగా ఉండే హీరో వెంకటేష్ 'కెమేరా ముందు మాత్రమే నేను నటుణ్ణి. షూటింగ్ అయిపోయిందంటే నేనూ ఒక మామూలు మనిషినే. సాధారణంగా షూటింగ్ లేకపోతే అధిక సమయాన్ని ఫ్యామిలీతో గడపటానికే ఇష్టపడతాను' అని అంటున్నారు. మనలో చాలా మంది 'అంతా ఆ దేవుడే చూసుకుంటాడులే అనే భావనతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. అది కరెక్ట్ కాదు. ముందు మనం చేయవలసిన పని కరెక్టుగా చెయ్యాలి. అంతే కాని ప్రతి పనికీ దేవుడి పేరు చెప్పి వాయిదాలు వేయడం వలా యన వాదుల లక్షణం 'అనికూడా అంటున్నారు వెంకీ. నిజమే కదా.



భయంతో పక్కకి తప్పుకున్న శ్రీకర్‌ని దాటి గబ గబా బైటికొచ్చి రోడ్డుమీద వెళ్తున్న ఆటో ఎక్కి ఇంటికి చేరింది.

మర్నాడు ఆఫీసుకొచ్చిన వైశాలికి శ్రీకర్ అతని కేబిన్‌లో కనపడలేదు. తోటి ఉద్యోగస్తుల ద్వారా తెలిసిన విషయం- శ్రీకర్‌కి వేరే కంపెనీలో ఉద్యోగం వచ్చిందని, ప్రస్తుతం శెలవు మీదున్నాడనీను-

వైశాలి వళ్లు భగ్గున మండిపోయింది. కానీ పైకి ఏమీ కనపర్చుకోకుండా తన సీటు దగ్గరకెళ్లి పోయింది.

అన్య మనస్కంగానే ఆఫీసుపని చేస్తున్న వైశాలికి అనూప్ ఫోన్‌కాల్ వస్తేటి జల్లులా హృదయాన్ని పులకింపజేసింది. "హల్లో డార్లింగ్! ఎలాగు న్నావు"? అన్న పలకరింపుకి "బాగానే వున్నాను" అంది. నిన్న ఒక్కరోజు చూడకుండా వుండటం నాకెంత పిచ్చెక్కి పోయిందో తెల్సా? నువ్వు పార్టీ-లేటవుతుందని అన్నావని రాలేదు. ఈరోజు సాయంకాలం దాకా నిన్ను చూడకుండా వుండటం నావల్ల కావటం లేదు. సో- లంచ్ టైంలో వస్తాను- నువ్వు బైటకొచ్చి వుండు. మనం కాఫీ హౌస్‌కి వెళ్లి అక్కడ ఏదన్నా తీసుకుందాం- ఓ-కే- అంటూ ఓ ముద్దిచ్చి ఫోన్ పెట్టేశాడు.

ఆ ముద్దుతో బుగ్గలు కెంపులయిన వైశాలి సిగ్గుతో మొగ్గయి ఫోన్ పెట్టేస్తూ వాచీవైపు చూసింది. లంచ్‌కి ఇంకో అరగంట బాకీ వుంది. గబగబా పేపర్లన్నీ సర్ది పక్కకిపెట్టి అనూప్ ఊహల్ని మనసంతా నింపుకొని అణువణువూ పులకింతలతో గిలిగింతలు పెడుతుండగా నిన్నటి అవస్థుతిని మర్చిపోయి, వాష్ బేసిన్ దగ్గరికి వెళ్లి ఫ్రెష్‌గా తయారయి అనూప్‌కోసం ఆఫీసు బైటికి

> ## నెంబర్ వన్‌ల పిచ్చి
>
> కాపీ విషయానికొస్తే మనవాళ్ళు దేనికీ వెను కాడరు. ఇది కథలకే కాకుండా సినిమా పేర్లకి కూడా వర్తిస్తుంది. గోవిందాతో వరుసగా నెంబర్ వన్ సిరీస్‌లు వచ్చి బాగానే డబ్బు చేసుకోవడంతో అనిల్ కపూర్‌తో 'బీవి నంబర్ వన్', మిథున్ చక్రవర్తితో 'సన్యాసి నెంబర్ వన్' అనీ తీసేస్తున్నారు. చూద్దాం అలాగైనా వీళ్ళ మది తిరుగుతుందేమో!

నడవసాగింది.

కాఫీ హౌజ్‌లో కూర్చున్న అనూప్ వైశాలితో రోజూకన్నా హుషారుగా కబుర్లు చెప్తున్నాడు. పెళ్లి కుదిరిన ఈ పదిహేను రోజుల నుంచి అతను రోజూ వైశాలిని కలుస్తున్నా ఈ రోజెందుకో అతను మరీ చనువుగా తనతో ప్రవర్తించడం వైశాలికి కాస్త ఆశ్చర్యంగానూ, సిగ్గుగానూ వుంది. కాఫీ కప్పు పెడుతూ "వైశాలీ! ఈరోజు మనం పిక్చర్‌కి వెళ్దాం. సాయంకాలం షో కి రెండు టికెట్లు బుక్ చేసాను" అన్న దానికి 'సారీ! అనూప్! నేను రాలేను. పెళ్లయ్యే వరకూ మనం లిమిట్స్‌లో వుండటం మంచిది. అయినా యింక పదిహేను రోజుల్లో మనం భార్యాభర్తలం కాబోతున్నాం. అంతవరకు మనం యిలా దూరంగా తియ్యటి కాలంకోసం ఎదురు చూడటంలో కూడా ఓ ఆనందం వుంటుంది, నన్ను అపార్థం చేసుకోవద్దు ప్లీజ్' అని వారిస్తున్న వైశాలి వేపు నిరుత్సాహపడ్డ వదనంతో చూసి, వైశాలీ! నేను శ్రీకర్ ననుకు న్నావా! అన్న మాటలకి షాక్ కొట్టినట్లు అనూప్‌కేసి చూసింది వైశాలి.

"వైశాలీ! శ్రీకర్ నాకు చాలా మంచి స్నేహితుడు. అతను చాలా మంచివాడు. నిన్న అతనలా ప్రవ ర్తించడంలో అతని తప్పేం లేదు. నీతో నాకు పెళ్లి సెటిలయ్యాకా నేనే అతన్ని నీ గురించి తెలుసుకో మని చెప్తే అవకాశం కోసం చూసి దొరగ్గానే నిన్న అలా ప్రవర్తించాడు. నువు లేటుగా ఇంటికెళ్తావని తెలిసే అతన్ని పంపేను. ఈ రోజుల్లో ఆఫీసుల్లో ఉద్యోగాలు చేసే అమ్మాయిలు చాలా ఫాస్టుగా వుంటున్నారు. అంతా మంచిగా నీలా వుంటారనే ముంది? పెళ్లయ్యాకా అనుమానాలతో బ్రతికేకంటే ముందుగా తెల్సుకోడం మంచిదని నేనే నిన్ను టెస్టు చెయ్యమని చెప్పాను. నేను చాలా అదృష్టవంతు డిని. నీలాంటి స్వచ్ఛమైన కుసుమం నా భార్య కాబోతోందని నేనెంతో గర్వపడుతున్నాను వైశాలీ! నేనెంతో గర్వపడుతున్నాను". అంటూ ఆనందంతో చెప్పకుపోతున్న అనూప్ వంక చూస్తూ కుర్చీలోంచి ఛర్రున లేచిన వైశాలి 'శభాష్ అనూప్! శభాష్- మీరు చాలా తెలివైనవారు. మీ మగాళ్లు ఎలాంటి తిరుగుళ్లు తిరిగినా పరవాలేదు. మా ఆడాళ్లు మాత్రం మీకు భార్యలుగా పతివ్రతలు కావాలి. మేము పురుషులలో కలిసి ఉద్యోగాలు చేస్తుంటే మలిన మవుతా మనుకున్నప్పుడు, మీరు స్త్రీలతో కలిసి పనిచేస్తుంటే మహానుభావుల్లా, రామచంద్ర మూర్తుల్లా వుంటున్నారని మాకు నమ్మకమేమిటి? నేను మాత్రం మిమ్మల్ని ఎలా నమ్మాలి? మీరిలా నన్ను పరీక్షించడంలో అర్థం? మీ మగాళ్లేం చేసినా పరవాలేదు- మా ఆడవాళ్లం మాత్రం పవిత్రంగా వుండాలనా? శ్రీకర్ ప్రవర్తన నన్ను పరీక్షించడానికే గానీ చెడు బుద్ధితో కాదు" అన్నారు- సరే ఒకవేళ ఏ అమ్మాయినయినా నేనూ అలా పంపి మీ శీలాన్ని పరీక్షింప జేస్తే ఆ స్త్రీకి మీరిచ్చే బిరుదేమిటి? శ్రీకర్‌ని సమర్థించినట్టే ఆ స్త్రీని మీరు సమర్థి స్తారా? అలా ఎవరినైనా టెస్ట్ చేసిన స్త్రీని మీరు తెలిసి వివాహం చేసుకుంటారా? మరో విషయం- వివాహం కాకుండా నాతో సినిమాలో కూర్చుని మీ సరదాలు, కోరికలు తీర్చుకోవాలనుకున్నారు- అది తప్పు కాదా? లేక అదీ నన్ను మరోరకం టెస్ట్ చెయ్యడానికేనా? చెప్పండి. మాట్లాడరేం? అంటూ నిలదీస్తున్న వైశాలికి ఏం జవాబివ్వాలో అర్థంకాక తెల్లబోతూ, కంగారుపడుతూ "సారీ వైశాలీ! సారీ- పొరపాటయిపోయింది. నా ఉద్దేశ్యం అది కాదు" అంటూ ఆమె చేతుల్ని పట్టుకోబోయిన అనూప్ చేతుల్ని విదిలించి కొట్టి "థాంక్యూ అనూప్! నీ రంగు ముందే బైటపడింది. ఇలాంటి శంకితులతో కాపరం చెయ్యడం నావల్ల కాదు. ఒకరి నొకరు అర్థం చేసుకుని నిర్మలమైన మనసుల్తో చేసేదే నిజమైన కాపురం. అదే మంచి దాంపత్యం. ఇవాళ ఎలాంటి దాన్నో అని పరీక్షించావు. రేపు ఆఫీసులో ఎవరితోనన్న మాట్లాడుతుంటే అనుమా నపడి బాధించవనేమిటి? నీలాంటి వాడిని కట్టుకుని నా జీవితం అనుమానాలతో నరకం చేసుకోదల్చుకోలేదు. చూడు నా కాళ్లమీద నేను నిలబడి వున్నాను. ఎవరికీ బరువు కాను. ఇన్నాళ్లూ అమ్మా నాన్న కోసం వాళ్లు తెచ్చిన సంబంధాలని తలొంచుకుని గొర్రెలా కూర్చునేదాన్ని. ఇకముందు నాకు నచ్చిన వ్యక్తిని నన్ను అర్థం చేసుకున్న వ్యక్తినే నేను పెళ్లి చేసుకుంటాననీ ఇంట్లోనూ చెప్తాను. నీలాంటి వాడిని కాదు. గుడ్‌బై" అంటూ చక చకా వెళ్లిపోతున్న వైశాలిని వెర్రివాడిలా చేష్టలు డిగి చూస్తూ కూర్చుండిపోయాడు అనూప్. కాదు పాపం అనూప్.